**NSS CAMP - ATHINATHAM VILLAGE - From 10-4-2017 To 16-4-2017**







Dravidian Universit
NATIONAL SERVIC


DRAVIDIAN UNIVERSITY
Dravidian University
NATIONAL SERVIC

# విద్యతోనే సమగ్రాభివృద్ధి

## ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ

**అత్తినత్తం(గుడుపల్లె), న్యూస్‌టుడే:** విద్యతోనే కుటుంబ, సామాజిక అభివృద్ధి సాధించుకోగలమని ద్రవిడ వర్సిటీ ఉప కులపతి ఆచార్య ఈడిగ సత్యనారాయణ అన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం సంఘ సంక్షేమశాస్త్ర విభాగం అత్తినత్తం గ్రామ నివేదికపై ఆ విభాగం ప్రధానాధికారి శ్యామల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ రామాలయం ఆవరణలో ప్రజావేదిక సభ నిర్వహించారు. వీసీ గ్రామ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. 123కుటుంబాలు నివాసముంటున్న అత్తినత్తం గ్రామంలో మౌలిక వసతులు సక్రమంగా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోలేక పోవడంతోనే గ్రామం, కుటుంబాలు ఆర్థికంగా ముందడుగు వేయలేని పరిస్థితిలో ఉందని వారం రోజులుగా విద్యార్థులు జరిపిన సర్వేలో వెల్లడైందన్నారు. విద్యాపరంగా వెనకబడటం వల్లనే ముందుకు సాగలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆర్థిక స్థోమత లేక చాలా కుటుంబాల్లో పిల్లలు పదో తరగతికే పరిమితమయ్యారన్నారు. విద్యార్థులు చదువులు కొనసాగించేందుకు ఆసక్తిగా ఉన్నారని, వీరిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. వ్యాసరచన, ఆటలు, పాటల పోటీల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం గ్రామంలో పీఈఎస్, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత ప్రజా వైద్యశిబిరాన్ని, మండల పశుసంవర్ధక శాఖ వంశీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాలను ఆయన ప్రారంభించారు. ద్రవిడ వర్సిటీ అధికారులు అంగన్‌వాడీ కార్యకర్త మహేశ్వరిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ద్రవిడ వర్సిటీ కుల సచివులు బి.తిరుపతి, అకడమిక్ డీన్ పెంచలయ్య, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సభలో ప్రసంగిస్తున్న ద్రవిడ వర్సిటీ వీసీ ఈడిగ సత్యనారాయణ

# అత్తినత్తంలో పశువైద్య శిబిరం



అత్తినత్తంలో పశువైద్యం చేస్తున్న సిబ్బంది

**గుడుపల్లె:** మండలంలోని అత్తినత్తం గ్రామంలో ద్రవిడ వర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. 7రోజులుగా ద్రవిడ వర్సిటీ విద్యార్థులు మాస్టర్‌ఆఫ్ సోషియల్ వర్క్ విద్యార్థుల గ్రామీణ శిబిరం నిర్వహించారు. చివరి రోజున ద్రవిడ వర్సిటీ వీసీ సత్యనారాయణ పశువైద్యాధికాధికారి డాక్టర్ వంశీ ఆధ్వర్యంలో పశువులకు శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని పశువులకు వైద్యం చేసి మందులను వేశారు. వారంరోజులుగా అత్తినత్తం గ్రామంలో ద్రవిడ వర్సిటీ లోని ఎన్ఎస్ఎస్ ఆధ్కవర్యంలో అభివృద్ధి పథకాలపై ఇంటింటా అవగాహన కల్పించారు. పీఈఎస్ ఆసుపత్రి వైద్యులచే వైద్య సదుపాయాలను అందించారు. వారం రోజులు గ్రామాలలో ఉండి సేవలు అందించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. రిజిస్ట్రార్ తిరుపతిరావు, డీన్ పెంచులయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రంగస్వామి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామల విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 17 April 2017
epaper.sakshi.com//c/18968301